# ఆహత జ్వాల

వెంకటేశం ఉలిక్కిపడి నిద్రలేచి నిలబడ్డాడు. నిలవ లేనంతగా వణికిపోతున్నాడు. శరీరం విపరీతంగా సంచలించిపోతూ వుంది. గాలి దుమారానికి పూరిపాక వూగిసలాడినట్లు వూగిపోతున్నాయి.

ముఖం నిండా చెమటపట్టింది. చెమటబొట్లు వెలుతురుపడి పసివాడి కన్నీటి బిందువుల్లాగా కదులుతున్నాయి. ఫేన్ తిరుగుతూవున్నా చెమట ఆరి పోవటం లేదు. అధికమవుతూ వుంది. తలలో ఎక్కడో పుట్టిన చెమట బొట్టు పడగ ఎత్తిన పాములాగా చెవి పక్కగా క్రిందికి దిగుతూ వుంది. కంఠం మీదికివచ్చి, ముందుకు పోలేక భయంగా ఆగి పోయింది.

ఎదుట రోడ్డుకు అవతల హాస్పటల్ గుండెవంటి టవర్‌క్లాక్ మూడు గంటలు చూపుతూ కొట్టుకొంటూ వుంది. మే నెల రాత్రి తెల్లవారుజామున మెట్టప్రాంతంలో తోలే చల్లని గాలి స్పర్శకు సుఖంగా ఆదమరచి నిద్ర పోతున్న ప్రాణి సమూహం రోడ్డుకు రెండు ప్రక్కలా ఎవరి దృష్టినయినా ఆకర్షిస్తుంది.

వెంకటేశం వేసవిరాత్రి నిద్రముఖం తెలియనివాడుకాడు. పన్నెండు గంటలకు లోపలికి వచ్చి, హాలులో నిలబడి ఎగరొప్పుతూ, కుర్చీలు బోర్లించిన టేబుళ్ళ మధ్య, క్రింద గోనెపట్టలో చుట్టిన సన్నటిపరుపు విప్పు కొని పడక సిద్ధం చేసుకొని, కోటినీ, నాగలింగంనీ ప్రక్కనే పడుకో పెట్టుకొని, తలుపులు కిటికీలు మూసి, బోల్టులుపెట్టి, లైటు ఫేను వేసుకొని నిద్రపోయి, నిద్రపట్టక పడక అంతా పొర్లాడి, కొట్టుకొని, చివరకు కనుకు పట్టి, ఆకస్మికంగా మెలకువవచ్చి, వణుకుతూ, చెమటలో తడిసిపోతూ నిలుచున్నాడు వెంకటేశం.

పనింటంలేదు గందా!' సుబ్బారావు మేలుకొలుపు - వైతాళిక గీతి-ఆలపిస్తూనే వున్నాడు. అంతదురుసుగా ఆ మధ్య ఎప్పుడూ ప్రవర్తించలేదు. అతనికి తన హోటల్‌లో పనిచేసే అందరికీ ఇంత తిండితిప్పలుపెట్టి పోషిస్తున్నానన్న అహంకారం వుంది. ఆ అందరూ తనకంటే తక్కువ అన్న భావమూ వుంది. వెంకటేశం విషయంలో మాత్రం భిన్నంగా వుంటాడు. అయితే ప్రతి పనివాడూ ఒకపంది అనీ అభిప్రాయం. అయితే బైటికా మాట అనడు.

సుప్రభాతం ముగించి లోపలికి వస్తూ తన పడకమీద కూర్చున్న వెంకటేశంవైపు పరీక్షగా చూశాడు సుబ్బారావు. కోటి నాగలింగం పడకలు చుట్టుకొని లేచి లోపలికిపోయారు. వెంకటేశం ముఖంమీద చెమట తుడుచుకొన్నాడు. అంతగా చెమట లేదు! వణుకుకూడా తగ్గింది. ముఖం నల్లగా అయిపోయింది. కళ్లు, నూనెలేక వత్తిఎండి ఆరిపోబోతున్న ప్రమిదలులాగా వున్నాయి.

'యేందిరా యెంకటేశం యేందిది? యేందిట్టుండా?

వెంకటేశం ఏమీ మాట్లాడలేదు. గోళ్లు గిల్లుకొంటూ కూర్చున్నాడు. సుబ్బారావు కంగుతిన్నట్లు అయిపోయాడు. అసలు పలకరించటానికి కారణం లేకపోలేదు. సుబ్బారావు, ఎవరినయినా, ఎప్పుడయినా, దురుసుగా నోరు జారితే వెంకటేశం వూరుకోడు. వూరుకోవటం సహించలేక పలకరించాడు.

'వారే యెంకటేశం! మాట్లాడవేందిరా! యేందసలి సంగతి! యెపుడన్నా యావన్నా అంటె జెప్పరాదంటరా!'

'ఏమీలేదు!'

సుబ్బారావు కిచిన్‌లోకి నడిచాడు. చెంగాయి హాలు తుడుస్తున్నాడు. ఇంకా ఇద్దరు పిల్లలు—ఒకడు నీళ్లుజల్లుతుంటే, మరొకడు గోనెపట్టతో తడి తుడుస్తున్నాడు. స్పెషల్ గదుల ప్రక్కనుంచి తమపని—త్రిమూర్తుల కార్యక్రమం—ప్రారంభించారు.

తొక్కపడేసిపోతే,- చూడకుండా కాలువేసి జారిపడి, నడుం నొప్పిపుట్టి, నెమ్మదిగాలేచి లోపలికి వచ్చాడు.

ఎందుకో తెలియదు. ఎక్కడోతెలియదు. భయం పుడుతూవుంది. దిగులు కలుగుతూవుంది. ఉదయంనుంచీ, ఎప్పుడూరాని, ఎన్నడూలేని విచిత్రానుభూతి! భయంతెరల వెనుక చీకటి మైదానంలో ఆకస్మాత్తుగా మంటలు లేచి, చప్పున ఆరిపోతున్నాయి. గాలి తోలనట్టు, ఊపిరి ఆడనట్టు, ముక్కు బిగిసిపోయినట్టు, ప్రాణం పోతున్నట్లు ఏదో చెప్పరాని భయం.

తోటి కాఫీ తాగివస్తూ 'బాగుండావా?' అంటే 'ఉ?' అని 'వూ(?' అన్నాడు వెంకటేశం. ఈ తోటి ఒకరోజు హోటల్‌కువచ్చి, కాఫీ అర్డర్ చేశాడు. తోటికాళ్ళు బురదతో మురికిగా వున్నాయి. కాళ్లు మడిచి కుర్చీమీద కూర్చున్నాడు. కుర్చీమీద కాళ్లు తీయమంటే, తీయననటంతో మాటా మాటా పెరిగాయి. మాటకుమాట తెగులు నోటికి పాచి తెగులు అన్నట్టు బూతులు చేతలయ్యాయి. దెబ్బలాట అయింది. ముష్టాముష్టి కాలాకాలి, జుట్టాజుట్టి, కొట్టుకొంటున్నారు. తన్ను కొంటున్నారు. పంచుకొంటున్నారు. అంతా గోల గోలయింది.

అంతా సర్దుబాటు అయింది. కాని సుబ్బారావు కోపంచల్లారలేదు. తగువులాట జరిగితే హోటల్‌కు ఏం గౌరవముంటుంది? అందువల్ల కోటిని పనిలోనుంచి తీసివేస్తానని పట్టుబట్టాడు. వెంకటేశం వద్దంటే మన్నించాడు. రెండో రోజు నువ్వు ఏహోటల్‌కయినా పొమ్మని తోటికి సుబ్బారావు చెప్పాడు. ఆ మధ్య హోటల్‌కురాని తోటి ఆ రోజువచ్చి కాఫీతాగి పోతున్నాడు. కాలం చాలా జబ్బులు నయంచేసే మందు! ఆ రోజునుంచి పనివాళ్లకు వెంకటేశం అంటే గురి! ఏం కావాలన్నా అడిగేవాళ్ళు! కష్టాలు చెప్పుకొనేవాళ్ళు! సహాయం పొందేవాళ్ళు! సలహా వినేవాళ్ళు!

తను వచ్చేసరికి తన టేబుళ్ళు చూస్తున్న కోటి, పోయి టిఫిన్‌తిని రమ్మన్నాడు. వెంకటేశం కాఫీమాత్రమేతాగి 'నాకేం బాగాలేదు' అన్నాడు.

కిటికీదగ్గర కూర్చున్న ముసలాయన ఎవరో అప్పుడే మూడోసారి

'ఏం గురూ రాలేదు?'

'చూద్దాం చూద్దాం రాకపోద్దా?'

'చాకులాంటి పిల్ల గురూ అది. దాన్నడక జూత్తుంటే తిక్కరేగుద్దంటే నమ్ము!'

సిగరెట్లు రెండు కాలి నుసి అయిపోయాయి.

స్పెషల్ రూంలో మార్కోపోలో యువకుడు 'బోయ్!' అంటే వెంకటేశం వెళ్లాడు. ముక్కు ఎగరేస్తూ నొసలు చిట్లించి, మార్కోపోలో పెదవి కొసలో వుంచి తల అడ్డంగా పంకించి 'బిల్! బిల్!!' అన్నాడు. ఇస్తే తీసుకొని, నడుం బిర్రుగా వొంకరగాపెట్టి, రష్యన్ ఆర్మీ సైనికుడు మార్చింగ్‌లో చేయి తిప్పుకొంటూ పోయినట్లు వూపుతూ వెళ్ళి, అటూ ఇటూ చూచి, బిల్లు టేబిల్ మీదపెట్టి, సిగరెట్టు నోట్లోంచి తీయకుండా పర్స్‌లోంచి నోట్ తీసి ఇచ్చి, చిల్లర తీసుకోకుండా పిలిచినా వినకుండా, తలవూపుతూ, నడుం బిర్రుగా, చేయి సైనికుడిలా, సిగరెట్ తీయకుండా, అర్జెంట్ పనిమీద తాపీగా ఎటువెళ్లాలో తెలియకుండా హాస్పిటల్‌లోకి వెళ్లాడు.

క్రూకట్ యువకులు మూడోసారి సిగరెట్టు ముట్టించారు. వెంకటేశం ప్రక్క టేబిల్ దగ్గర కుర్చీలో కూర్చుని, టేబిల్‌తంతూ వాళ్ళవైపు అర్థం లేకుండా ఏదో లోకంలో, ఆలోచనలో కూరుకుపోయి చూస్తున్నాడు. ఎందుకు వూరికే కూర్చున్నారు అన్నట్లుగా చూస్తున్నాడనుకొని, 'రెండు కాఫీ' అని క్రూకట్స్ రెండోసారి కాఫీ ఆర్డరు చేస్తే మొదటిసారి వినక, రెండోసారి విని, నిజంగానా అన్నట్లుగా చూచి, లోపలికిపోయి, కాఫీ తెచ్చియిచ్చాడు, వెంకటేశం.

కాఫీ చూశారు. తీసుకోలేదు. బిల్లు కూడా పుచ్చుకోలేదు! గబగబా పైకిలేచారు. ఆదరాబాదరా నాలుగు కాఫీలకు బిల్లు చెల్లించారు. పరుగెత్తినట్టు రోడ్డు మీదికి నడిచారు. అప్పుడు వాళ్ల ముందు యువతి వుంది! మనిషి ఎత్తరి! జడ పొడవు! వయస్సులో వుంది. తొలకరి మెరుపు గుర్తుకు

రిక్షావచ్చి ఆగింది. డ్రైవర్ చెమట తుడుచుకొంటున్నాడు. సుబ్బయ్య రిక్షా దిగి, అర్ధరూపాయిబిళ్ళ ఇవ్వబోయాడు. వద్దు అని రూపాయి కావాలని రిక్షాడ్రైవరు పట్టు బట్టాడు.

వెంకటేశం వచ్చి విషయం కనుక్కొంటుంటే అర్థరూపాయి తీసికొని వెళిపోయాడు రిక్షా డ్రైవరు. సుబ్బయ్య కృతజ్ఞతాపూర్వకంగా చూచి వెళ్ళిపోయాడు. రిక్షాడ్రైవర్ వెంకటేశం కొడతాడనుకొని మాటాడకుండా వెళ్ళిపోయాడని అనుకొన్నాడు గోపాలం.

ఒకప్పుడు మనిషికి కండబలం! ఆ తర్వాత ఎప్పుడో గుండె బలం! ఆ మధ్య ఎప్పుడో మెదడు బలం! ఇప్పుడు డబ్బు బలం!! దాన్నుంచి అన్ని బలాలు పుడతాయి. దానిలోకి అన్ని బలాలు చేరుతాయి. పరమాత్మనుంచి ఆత్మలు ఆవిర్భవించి, మళ్ళీ అందులో అంతర్లీనమయినట్లు!

వెంకటేశం హాస్పటల్‌వైపు చూశాడు. ఉదయం వెళ్ళి, ఆమెను చూడకుండా తిరిగివచ్చిన పరిస్థితి గుర్తుకు తెచ్చుకొంటుంటె భయంగా వుంది. మళ్ళీ వెళదామని అనిపించింది. 'పోలేను' అనుకొని కళ్ళలో తిరుగుతున్న నీళ్ళు శారదను చూచి, ఆమె చూడకుండా తుడుచుకొన్నాడు.

శారద హౌస్ సర్జన్! గులాబిరంగు శరీరం! సన్నని ఆకారం! ఎత్తుపాటి రూపం! అందమైన ముఖం! ఆకర్షణఉన్న కళ్ళు!

ఆమె స్పెషల్ గదిలోకిపోయి కూర్చుంది. వెంకటేశం వెళ్ళి ఎదుట కూర్చున్నాడు. కోటివచ్చి 'ఏం కావాలి?' అంటే రెండు కాఫీ అని చెప్పింది శారద.

'అమ్మ రమ్మంది. అమ్మతోపాటు వూరు వెళుదామనుకొంటున్నా, మీకుచెప్పి, మీరు వస్తానంటే, కలసే పోదామని అడిగటానికి వచ్చాను.

'నా కెక్కడ తీరుతుంది శారదా! రావటం కష్టం! ఇక్కడ బోలెడంత పని! నువే పోయిరా!'

'మళ్ళీ ఎప్పుడయినా వెళదాం-బ్రతికి బాగుంటే' చిత్రంగా నవ్వాడు. ఆమె లేచి నిలబడింది. ముఖంలోకి చూచి, 'మిమ్మల్ని చూస్తుంటే భయంగా వుంది' అంది. 'సరి సరి!' కళావిహీనంగా నవ్వాడు వెంకటేశం. ఆటో బైలుదేరింది. 'మళ్ళీ ఎప్పుడు?' అడిగాడు. 'రేపే! ఉదయమే వచ్చేస్తాను' నిట్టూర్పు విడుస్తూ 'శారద! నాకోసం ఎదురుచూస్తూవుండమని కోరుకోవు!' ఆమె అడుగువేయకుండా నిలబడింది. 'ఎందుక్కోరుకోను!-ఏమిటి మీరిలా!' 'వెళ్ళిరా శారదా వెళ్ళిరా' ఆమె నడక సాగించింది. గొంతు జీరబోతూవుంది. ఆమె బైటికి వెళ్ళగానే స్పెషల్ రూంలోకిపోయి, టేబిల్‌మీద తలపెట్టు కొన్నాడు. వీపు ఎగిరెగిరి పడుతూవుంది.

ఎవరు ఎవరిచేత ఎందుకు ఆకర్షింపబడతారో చెప్పటం కష్టం! వయస్సు వరద! మామూలు పరిస్థితులయితే వాలునపోవచ్చు! ఒక్కొక్కప్పుడు ఎదురెక్కవచ్చు. గతి తప్పవచ్చు. మిట్టలెక్కవచ్చు! ఎక్కడో ఎప్పుడో ఆగిపోవచ్చు! ఇంతదూరం ఎలావచ్చామా అని అప్పుడు ఆలోచించినా అర్థం కాదు. అంతుబట్టదు. యౌవనం వింతశక్తి! వయస్సుకంటే వాళ్ళిద్దరినీ దగ్గరకుతెచ్చిన శక్తి ఏముంటుంది?

శారద అందంగా వుందనుకోవటం ఎవరికయినా కష్టంకాదు. కాఫీ కప్పుఇస్తూ 'శారదగారూ, మీరు చాలా అందంగా వుంటారు' అన్నమాట ఆమె హృదయంలో చోటు చేసుకోవటం విచిత్రమే.

హాస్పిటల్‌లో పేషెంట్‌గా చేరిన వెంకటేశం మూడురోజుల్లో శారదకు అతి సన్నిహితుడుగా మారటం, ప్రేమించుకొందామనుకోవటం! నమ్మలేని నిజాలు! అయితే పెళ్ళిచేసుకొందామనుకోవటం గుండెలు పిండే సత్యం.

శారద ఒక్కతే కూతురు. అన్నలు నలుగురు. ఆస్తి, అంతస్తు ఉన్నకుటుంబం! తండ్రి ఈ అవమానం భరింపలేకపోయాడు. మధ్యవర్తులతో కబురుచేశాడు, జాగ్రత్తగా వుండమని, జాగ్రత్తగా ఉన్నానని సమాధానం. భయాన ప్రారంభించిన సంధి నయాన సాగించాడు. కావలసినంత డబ్బు తీసుకొని, కనిపించని చోటికిపోయి, హోటల్ పెట్టుకోమని. ఏం చెప్పాలో తెలియక వెర్రిగాతిట్టి మధ్యవర్తుల్ని సాగనంపాడు వెంకటేశం.

అయిపోతున్నా!' అన్నాడు. చెంగాయి దగ్గరకు వచ్చాడు. ఇద్దరి ముఖాలలోకి పిచ్చిగా చూచి, తలవంచుకొన్నాడు కళ్ళవెంటనీళ్ళు కారుతూవున్నాయి. నెమ్మదిగా నోరు విప్పి 'నాకు భయంగా వుంది!' అన్నాడు. 'యేందన్నా యేంది?' అంటూ ఏడ్పుముఖం పెట్టాడు చెంగాయి.

నాకు భయంగావుంది అని ఎప్పుడూ వెంకటేశం అనటం ఎవరూ వినలేదు. 'అదుగో కారు!' అన్నాడు కంగారుగా వెంకటేశం! అది శేఖర్ కారు! రంగడు పనిచేస్తున్న హోటల్ ప్రొప్రయిటర్‌ది. అది హాస్పిటల్‌లోకి పోయింది.

వెంకటేశం 'మీరు....మీరు....' చెప్పబోయి ఆగి, మళ్ళీ 'నన్ను-నన్ను మీరు' అని వాక్యం పూర్తిచేయకుండా వూరుకొని, 'వద్దులే?' అని ఆపివేశాడు. 'సెప్పు! యాంజెయ్ మంటావో సెప్పు' అన్నాడు నాగలింగం.

వెంకటేశం వళ్ళంతా విపరీతంగా చెమటతో తడిసిముద్దయిపోతూ వుంది. కోటివచ్చి వాళ్ళు ముగ్గుర్నీ చూచి, 'యేంది యామయిందేంది? యేం దేఁవీజెప్పరు నచ్చింసెవం దగ్గరోళ్ళులాగా! సెప్పం దేఁవయింది?' ఎవరూ మాట్లాడలేదు

రాత్రిఫస్ట్‌షో వదిలిం తర్వాత మెయిన్ రోడ్డుమీదవస్తూ తనను వెంటాడుతున్నారెవరో అని వెంకటేశం అనుమానించాడు. ఫోటోస్టుడియో దగ్గరకు వచ్చేసరికి నాలుగు ప్రక్కలా నలుగురూవచ్చి చుట్టుకొన్నారు. భయం ఎక్కువయింది.

పట్టణంలో నడిరోడ్డుమీద రాత్రి పదిగంటలకె వెంకటేశంను ఎటూ పోనీయకుండా ఏమో చేయాలని చూస్తున్న వాళ్ళ దగ్గర పదునైనకత్తి కనిపించటంతో వొడుపుగా తప్పించుకొనీ, సినీమాహాలు గోడదూకి, పార్కు ప్రక్కనుంచి స్కూలులోనుంచి తప్పించుకొని వచ్చాడు, వెంకటేశం.

చెప్పటం ముగించేసరికి వణుకు ఎక్కువయింది. చెమట నీళ్ళు పోసినట్లు జారిపోతూ వుంది.

